The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

102 ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాంతములకు కోరిన శిఖ ... పరిమితి లేదు

HYDERABAD) Dn) THURSDAY 2-11-33

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ కార్తీక శు॥ ౧౫ గురువారము ... | సంచిక ౭౯

కరీంబాయ్ కంపెనీలు విరమించుట

నిజాం ప్రభుత్వమువారు మేనేజింగు ఏజంట్లు?

ఈ మిల్లుల భవిష్యత్తు ఏమి:

... కరీంబాయ్ ఇబ్రహీం ... సన్స్ ... కంపెనీవారు ... కరీంబాయ్‌గారి ... బొంబాయిలో ... [illegible]

,,... [illegible] ...

... జె. ... హాక్స్, ఏ. జె. హాప్కిన్స్, ... యం. బర్లెట్; ... [illegible]

కరీంబాయ్, ... ఇబ్రహీం ... [illegible]

కరీంబాయ్ కంపెనీలవారు ... [illegible]

... [illegible]

కరీంబాయ్ కంపెనీలవారు ... [illegible]

ప్రభుత్వమువారికి వశముచేయుగా వారు ఆమిల్లుల విచారణకై ఒక కమిటీని ఏర్పాటుచేసియున్నందున వలన మిల్లుల భవిష్యత్తు సదరు కమిటీయొక్క అభిప్రాయము ననుసరింపవలసియుండునని అనుకొనబడుచున్నది. కమిటీవారును ప్రస్తుత క్లిష్టపరిస్థితులను చక్కజేయుటకు తమ శక్తి కొలది యత్నించుచున్నట్లు తెలియుచున్నది. మిల్లుల భావి నిర్వహణకై కమిటీవారు కొన్ని పద్ధతులను అప్పుడే ఆలోచించియున్నట్లును తెలియుచున్నది. ఈ సందర్భమున ప్రస్తుతము ఇంగ్లాండులోనున్న సర్ అక్బర్ హైదరీ, మ. ఘ. వ. నిజాం ప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రివర్యులుగారు సముద్రముపై తంతివార్త నొకదానిని పంపినట్లు తెలిసినది. ప్రభుత్వమువారి సలహాపైననే ఇట్లు చేయబడినదనియు అనుకొనబడుచున్నది. ఆతంతివార్తలో ఏమి కోరబడినదో నిజము తెలియుటలేదు. అయినను నిజాం కమిటీవారు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారిని మిల్లుల వాటాలు కొనియుండినవారు ఆమోదించిన కరీంభాయ్ మిల్లుల నిర్వహణను వశము చేసికొనవలసినదిగ కోరుటయా లేక ఆనిర్వహణను ఒక సిండికేటుకు (కొంతమంది పెద్దలు గూడినసభకు) వశముచేయుటయా అనువిషయమును పట్టుదలతో ఆలోచించుచున్నారు. రెండువిధముల పద్ధతులు మాత్రమేగలవు. ఒకటి ఏమనగా మేనేజింగు ఏజెన్సీని ఇంకొకరి వశము చేయుట. ఇంకొకమార్గ మేమనగా ప్రస్తుతమున్న కంపెనీలను అప్పులు తీర్చివేసి లిక్విడేటు చేసివేయుట.

మొదటి పద్ధతి ప్రకారము మేనేజింగు ఏజెన్సీని యితరులకు వశముచేయు విషయములో బొంబాయి అభిప్రాయము మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి వశమున మిల్లులు పనిచేయుపద్ధతికి అనుకూలముగ నున్నది. ఈవిషయములో నిజాం కమిటీవారు ఒక సిండికేటు నొకదాని నేర్పరచి దానికి మిల్లులన్నిటి నిర్వహణాకృత్యమును ఒప్పజెప్పుటయో లేక ప్రతిమిల్లుకున్ను ఒకచిన్న సిండికేటు నేర్పరచుటయో నిశ్చయించి త్వరలోనొక ప్రకటన గావింపగలరని ఆశింపబడుచున్నది.

అయితే మిల్లుల వాటాదార్లు కొందరు నిజాం ప్రభువుగారికి మేనేజింగు ఏజెన్సీని మార్చువిషయములో అనుకూలముగ లేనట్లున్నది. అట్టివారందరును, మిల్లులకు అప్పులనిచ్చిన వారలును త్వరలో బొంబాయిలో సమావేశమై మిల్లులభావిగతి నిర్ణయమున తమ హక్కు విషయమై ఆలోచనలు జరిపెదరు. వీరుకూడ మిల్లులను లిక్విడేటు చేయుటయా లేక వాటి మేనేజింగు ఏజెన్సీనిని యితర కంపెనీలకు వశముచేయుటయా అను విషయములను చర్చింపవలసియుండును. ఒకవేళ వాటాదార్లు మిల్లులను లిక్విడేటు చేయుటకే తీర్మానించినను ఇతర కంపెనీలు లిక్విడేటర్లతో మాట్లాడుకొని [illegible]ులను తమవశము చేసికొనుటకు ఏర్పాట్లు గావించవచ్చును. ఇట్లు వాటాదార్లు మిల్లులభావిగతి నిర్ణయమునకు తమకు హక్కుగలదనిగాని మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి కెట్టిహక్కున్నది అని ఆక్షేపణ చేయుచున్నట్లు కనబడుచున్నది. సికింద్రాబాదులో హైదరాబాదు [illegible] మిల్లుల వాటాదార్లు [illegible] కొనుట కిష్టము [illegible] యము [illegible] మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క ఆర్థికశాఖవారు [illegible] మిల్లులను వాటి ఏజెన్సీని వశముచేసికొన్నా అనుకొనబడుచున్నది. కాబట్టి నిజాంస్టేటు సంబంధ మిల్లుల [illegible] శ్రేయస్సు తమకు ఎప్పుడును దెలుపుదు[illegible] వాటాదార్లు కుతూహలముతో నున్నారు.

ఇట్లు వాటాదార్లు కరీంభాయి మిల్లుల విగతి నిర్ణయములో తమకుగాని మొదటిసంఘమునకు హక్కు యుండునది. మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి ఎట్టిహక్కు అని ఆక్షే[illegible]యుచున్నట్లున్నది. ఎట్లైనను కరీంభాయి కంపెనీలు లిక్విడేటులో దిగినందున ఇకమీదట వారి మిల్లు వ్యవహారములను మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు నిర్వహించెదరో, లేక వారేర్పరచిన సిండికేటో నిర్వహించునో, లేక మిల్లులవాటాదార్లు అధికారము పూనెదరో చూడవలసియున్నది,

మిల్లులనులండనువారుకొందురా?

సర్ అక్బర్ హైదరీగారు కరీంభాయ్ మిల్లులను ఆస్తులతోని లండనులో కొందరు ధనవంతులు కూడిన పెద్దసంఘమునకు కొనిపించుటకు యత్నించుచున్నట్లు శ్రీ [illegible] తెలుపుచున్నది. ఈపద్ధతి మొదటిదానితో చిన్నచిన్న సంఘముల నేర్పరచి వాటికి ప్రత్యేకముగా ఏమిల్లుకు దానిని కొనిపించు యత్నము చేయబడును

౭ వ పుట చూడుడు

పల్లెటూరి ప్రజల నివేదనము

రక్షణల ఉల్లంఘనము

అధికారుల అక్రమము

గ్రామప్రజల అజ్ఞానము

(ఒక విలేఖరి)

అద్దూరు-యాగ్నారెడ్డి

ఈ గ్రామము కొమారెడ్డి తాలూకాలో చేరినది. ఇచ్చట గృహసంఖ్య ౨౦౦ జనసంఖ్య ౨౫౦౦ గలదు

దేవాలయములు

౧ విష్ణ్వాలయము, ౨ శివాలయములు గలవు పూజా పునస్కారములు చక్కగా జరుగుచున్నవి

పాఠశాలలు

తహతానియా పాఠశాల, ఒకప్పుడు గలదు,

ఆరోగ్యము

దాదాపు పెల్లోజాలనుండి పశువులకు కుంటె వాపు రోగము సంభవించి నశించుచున్నవి అందుచే పశువులు ప్రాణిశాలలకే యుంచుచున్నారు ఇంతవరకుపూర్తిగ నివృత్తించలేదు గ్రామ పరిశుద్ధత విషయములో యచట ఎవరు గాని శ్రద్ధవహించుటలేదు ఎక్కడ జూచినను బజారులందు మురుగు పెంటకుప్పలు గలవు

గ్రంథాలయ స్థాపన

ది ౧౫-౧-౪౩ తేదీన మం వెంకటేశ్వరరావు కేంద్ర సంఘ ప్రచారకులు వచ్చిరారు శ్రీయుత వెంకట తిరుమల్ రావుగారిని మరియుం కొందరు విద్యాభిమానులను కలసి గ్రంథాలయ స్థాపనకై ప్రోత్సహించిరి. ఆయన కొందరు విద్యాభిమానులను కలసి గ్రంథాలయ స్థాపనకై ప్రోత్సహించిరి. ఆయన కొందరు ప్రముఖులు సమ్మతించిరి ఆయన కొందరు ప్రముఖులు సమ్మతించిరి ౨౦-౧-౪౩ తేదీన ఒక పురసభ సమావేశపరచి గ్రంథాలయ లాభములను గురించియు హిందూ సదాచారములను గురించియు కేంద్రసంఘ ప్రచారకులు కాలక్షేపము చేసినారు వచ్చిన ప్రముఖులలో చాలామంది గ్రంథాలయస్థాపన విషయములో ఉత్సాహము గలిగి ది ౨౫-౧-౪౩ తేదీన పలువురు సమావేశమై సర్వేశ్వర్యుహాస్థింది ౧ బాలసరస్వతీ గ్రంథాలయ మను పేరుతో శ్రీయుత వెంకట తిరుమల్ రావుగారు దాన పూర్వకముగా యొసంగిన ౨౫ గ్రంథాలయములను బీరువాపై పెట్టి బ్రాహ్మణోత్తములచే సరస్వతీదేవిపూజ సలుపబడినది. విద్యార్థులు చాలామంది వచ్చినవారు భక్తితో శ్రావ్య స్తోత్ర పల్ప జయజయధ్వనులతో పూజ ముగించబడినది పై గ్రంథాలయ కార్యములకు కెరవేర్పుటకుగాను ఈక్రింది సభ్యులను ఎన్నుకొనబడెను.

కార్య నిర్వాహకవర్గము

శ్రీయుత వెంకట తిరుమల్ రావుగారు	(అధ్యక్షుడు)
„ మౌల్వీ అమీరల్ సాహెబ్ గారు	(ఉపాధ్యక్షుడు)
„ లక్ష్మీనాచారిగారు	(కార్యదర్శి)
„ పసుపులేటి గురుస్వామిగారు	(కోశాధ్యక్షుడు)
„ బీరా విశ్వనాథంగారు	(పుస్తక రక్షకుడు)

పాలక సభ్యులు.—
శ్రీయుత పండిత సోమయాజుల కృష్ణమూర్తి శాస్త్రిగారు
„ కృష్ణారెడ్డి పటేలుగారు
„ పాకాల రామారావుగారు
„ పాకాల రాజేశ్వరరావుగారు
„ [illegible] మాస్టరుగారు

తీర్మానములు:
గోలకొండపత్రిక సాహిత్య పత్రిక తెప్పించుటకు తీర్మానించబడినది.

గ్రంథాలయ [illegible] విరాళములు
శ్రీయుత వెంకట తిరుమల్ రావుగారు ౨ రూ౦

పల్లెటూర్ల స్థితి

[illegible] ఇప్పటివరకు ఇప్పటికి గ్రామ, స్థానిక పోలీసు [illegible] ప్రజలను పరిపాలించవలెను [illegible] సహాయము చేయుచున్నది [illegible]

కొరకు తెలంగాణా వారలకు ఇచ్చట వ్యాపారము గా వచ్చుచుండి నెబు-యున్నప్పటికి వారి వారికి ఈ కొలది ఉద్యోగములను యున్నవారలనువీరితో పోల్చి చేయుచుకొను వారి వ్యాపారమునకు తెలిసిన యినా తీసికొనుచు కలిగియున్నవారల దయారహితములను, తీవ్రల పాలిటి కల్పవృక్షములు వంటి శ్రీ నిజాం ప్రభువుగారి వారి ప్రజలను అమలులో పెట్టుచుండుట శ్రద్ధవహించి దీను లకష్టములను తొలగించి కష్టముల్యాప్తులమునకు భాగ్యమును కోరుచున్నాము

వర్తకుల స్థితి

వీరిలో ధైర్యమున్న చూచిన వరవాళ్ళ కొలగడగడ లాడెదరు తాలూకా ఆఫీసర్లు ప్రతి సామానుకు శాకీలు వ్రాసి పటేలు పటువారీల వద్దకి పంపుదురు ఇది నేను కండ్లార చూచినాడ అంత నేను వారల వద్దకు పోయి "కొమారెడ్డి బస్తీ" అచట ప్రతివస్తువు దొరుకగలదుగదా అట్లైతేరి వీరు యిట్లు వసవాళీలను ఉపద్రవంకేల పంపెదరు." అంతనొకరు నాతో యిట్లన్నారు దీపతక్క మదిగా వు బస్తీలో ఖరీదుచేసినయెడల బజారుధర ప్రకారము డబ్బు యివ్వవలసి వచ్చును ఇచ్చుటవైతే పున్నధాము ౪-౫ రూపాయలు కోతవేసి పుచ్చుకొనెదరు" పటేలు పటువారీలు వారివారి తెహసీలులకు నే వారి జవాబు హాంకును పైనవే అచట నుండివచ్చిన చపరాసీలు దిక్కుబొమ్మలు బెట్టుకొనవలెను నుందరనిదుకోని, ముందరలవ్వడు కింకరులనుబంపి వర్తకులను పట్టితెప్పించి దొంగశాకీలును చేతనిడుకొని వివరించి విరోసకులను గొణగుచు హుకుం పర్యాకి తామిలుచేయాలని యుదివినాకు తప్పులునుము బెదిరించుకు మొదలుపెట్టి, వంతు లప్రకారం కట్టవేసుకొని యివ్వ వాజ్ఞాపించుదురు అంత ఆ వర్తకులు ధైర్యము కోలుపోయిన వారగుటచేతను రాజాజ్ఞ వినగనివారలగుటచే తనుగడగడలాడుచు వెంకటేశ్వర్లు మొక్కుబడిదెడు కట్టిన వంతుల ప్రకారము భరించి ఏసామాను కొన అయినో ఆసామానులు యిచ్చుచున్నారు ఆహా కానిచే యిట్టి అక్రమమైన పనులకు జొరబడిన అధికారుల నడుగవలసినపని యుండునా? రైతుల స్థితిగూర్చి ఇంచుమించు పై వర్తకుల బోలియున్నదనుట యతిశయోక్తి యుండదు

దీపావళి పండుగ.

(విలేఖరి)

కొండపాక తాలూకా సిద్దిపేట ౧౫-౧-౪౨ వ — గడచిన ఆశ్వీయుజ బ౹౹ ౧౪ రు ముబారకు వ ౧౫-౧ తేది బుధవారము సాయంత్రము, ఇచ్చటి శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామాలయమునకు "స్వదేశ దీపములచే" (కొవ్వొత్తులు?) దేదీప్యమాన దేవాలయమునందంతయు వివిధ వర్ణములుగల కాగితములచే (సమారమ) వస్తువులు కత్తిరించబడి దేవాలయమంతయు అలంకరింపబడి యుండెను తరువాత (౮) గంటలకు మిస్టర్ పాపిరెడ్డిగారు వకీలు లక్ష్మయ్య (డ్రైవర్) గారు మరియు ఎస్ రామశాస్త్రిగారు వ శ్రీమాన్ కలువాలెం శింగయ్య పంతులుగారు వ శ్రీమాన్ సెల్లుల భాష్యకార్లగారు మొదలగు తదితరులు సుమారు తాళమృదంగ వాద్యములతో గానవ అనుకీర్తనతో భజన ప్రారంభించిరి సుమారు రెండుగంటలవరకు శ్రీవారి భజనపల్లి సంకీర్తనలచే భజన ముగింపబడియెను ఇట్టి సంకల్పమునకు శ్రీవారి కార్యనిర్వాహకులగు శ్రీమాన్ కందాయపాలెం రామానుజయ్యగారు వ కందాయపాలెం యాదయ్యగారు మరియు దేవాలయార్చకులు మరియు వీరితో పాటుబడి పనిచేసిన వరాంకులు సర్వయ్యశుమాస్తా అర్చకులు మిక్కిలి ప్రశంసనీయులు వీరు వర్షము కురియుచున్నను వెనుదీయక శ్రీవారి భజన పలిపినందులకు గ్రామస్థులందరు సంతోషసాగరమున మునిగియుండిరి దేవాలయ ద్వారము ముందర "సుస్వాగతము" అను పతాక మొకటి వ్రేలాడుచుండెను

—

జిల్లాలలో ప్లేగు.

—

నాందేడు, బీదరునుండి వచ్చువార్తలు ప్రతిరోజూను ప్లేగు ఎవరికో ఒకరికి తగులుచునేయున్నదనియు, పట్టణములలో నుండుజనులు అందువలన ఇప్పుడు ఆరోగ్య శిబిరముల (హెల్తు కాంపు) లో నున్నారనియు తెలియుచున్నది. అని హైద్రాబాదు తెలిపి యున్నది,

—

దీపావళి అమ్మకము తగ్గింపు ధరలు

ప్రతి రూ ౧౦-౦-౦ కు ఖరీదుకు ఒక బహుమతిటిక్కెట్టు ఇవ్వబడును

బహుమతుల వివరము

౩౧ విలువగల వస్తువులు బహుమతి ఇవ్వబడును

౧౫ అక్టో ౪౨ నుండి ౧౩ అజూర్ ౪౩ వరకు

౧. కార్చావకారు చోయ జరీచీర	౧౪ ఎరుపు „
౨ శాతాపూరు జరీచీర	౧౫ కాశ్మీరము „
3 బనారసు జరీచీర	౧౬ సిలుకు „
౪ ఖుమాయూను జరీచీర	౨౦. జరీయాప పూత్ ఒకతాను
౫. అరిజాన జట్టు జరీచీర	౨౧ ఆలీషు పింకోయి ఒకతాను
౬. ఆరి జరీచీర	౨౨ జరీ బనారసి అంచు
౭. కొముదాని జరీచీర	౨౩ బనారసి బూటాకారు దుపాటు
౮ ధూపఛాయ జరీచీర	౨౪ బనారసి జరీపట్టు
౯. వసుసో చీర	౨౫ అప్పత్తిసరు జరీ శాలువ
౧౦ అద్దికిషన్ సిలుకుచీర	౨౬ సాదా శాలువ ౧
౧౧ పూలుగారు జాగు జట్టుచీర	౨౭ ఖాలీకా మఖమల్ ౧
౧౨. జరి పైజామా కమ్మజాము ౧/3	౨౮ పాటుపుష్కు ౧
౧౩ డోపట్టు బనారసి జరీ	౨౯ ప్లాకుకట ౧
౧౪ కమ్మజాము ఒకతాను షిర్వాణిలది	౩౦ సూజని ఖమర అరజిపిసర్ సిలుకు ౧
౧౫ జామువార్ ఔరంగాబాదీ షిర్వానీలకు	౩౧ షతరంజి ౧
౧౬ షైయ్యదు ఒక షిర్వానీకి	

ఆర్. ఆర్. గోపాల్ బట్టల దుకాణము అంగ్లూవుద్దీన్ బిల్డింగు పత్థర్‌గట్టి హైద్రాబాదు

టెలిఫోను నం. ౫౩౬ [illegible] గ్రాం—క్లాత్

అనాథుని మొఱ

[illegible]

(౧) పాటలు

[illegible]

(౨) [illegible]

[illegible]

(౩) [illegible]

[illegible]

ఇట్లు
[illegible]

[illegible] వార్త

[illegible] విశేషములు

[illegible]

సవరణ

గోలకొండ పత్రిక [illegible]

స్వాతంత్ర్యసమితి గ్రంథాలయం

[illegible]

ఇట్లు
[illegible]
స్వాతంత్ర్యసమితి [illegible] గ్రంథాలయ
కార్యదర్శి [illegible]

స్థానిక వార్తలు

ప్రభువుగారి జన్మదిన బిరుదములు

మ హా ప్ర భు వ నిజాం ప్రభువుగారు తమ జన్మదినోత్సవ సందర్భమున క్రింది బిరుదములను ఒసగిరని తెలియుచున్నది.

ఆయుత్ హుసేన్ ఖాన్, రాజకీయశాఖ కార్యదర్శికి "నవాబ్ హుసేన్ నవాజ్ జంగ్ బహదర్" అను బిరుదు రహంతుల్లా అతీయాత్ నాజం సా॥ గారికి "నవాబ్ రహ్మత్ యార్ జంగ్ బహదర్" ఓరుగు పారిశ్రామిక శాఖయందలి అలీమహమ్మద్ ఖాన్ గారికి షుకర్ నవాజ్ జంగ్ బహదర్ అని హైకోర్టునకు అగు మీరు ముసాహిబ్ అలీగారికి నవాబ్ ముసాహిబ్ జంగ్ బహదరు అని రాయ్ విశ్వేశ్వరనాథ్, హైకోర్టు జడ్జి గారికి రాజాబహదరు కుందన్ లాల్ గారికి రాజాబహదరు దూసాభాయ్ జివాయ్ గారికి డోస్త్ యారు జంగ్ అని. మున్షి బక్తుల్లా ఖాన్ గారికి రుస్తుంయారుజంగ్ నవాబ్ సాలార్ జంగ్ గారికి సాదిక్ యారుజంగు హైదరాబాద్ రాజకీయశాఖ అదనపు కార్యదర్శిగారికి హైదరాబాద్ జంగు బిరుదు.

నాంపల్లి (దేశ్ముఖ్ దరీచె బహుదుర) బాలికా పాఠశాల

(ఒక విలేఖరి)

ఈ బాలికా పాఠశాలకు తాలీమాత్ సర్కార్ తరఫు నుంచి నెలకు ౯౦ రూపాయల ఇనాము మంజూరు అయి ఉన్నది విద్యాశాఖవారు ప్రశంసనీయులు. మ రా శ్రీ శ్రీయుత రాజా రామేశ్వరరావు బహద్దర్, సమస్థాన్ దోమకొండ గారు ఈ పాఠశాలకు నెలకు ౫ రూపాయల సహాయము దయచేసియున్నారు వారి స్త్రీ విద్యాభిమానము కొనియాడదగి యున్నది

మదూరి రాఘవ గ్రంథాలయము

క్రొత్తగా చేర్పబడిన గ్రంథములు

"పై గ్రంథాలయములో నూతనముగా వచ్చిన గ్రంథములు.

గాంధీమహాత్ముని ఉపన్యాసము, సంపూర్ణ రామాయణము. హరిజన సమస్య, బంగారుబడితో మొదటి భాగము, బంగారుబడితో రెండవభాగము, జపమాలిక మొదటిభాగము జపమాలిక భాగము. రక్తజ్వాల మొదటిభాగము రక్తజ్వాల రెండవభాగము, ఖూనిపై ఖూని రాణీమణి నాగటిపాటురు, బసవ పురాణము, ప్రమీలార్జునీయము, ఊర్వశి తో వ్యాహము, ఘూలి సుబ్బారావు పాటలు, రుక్మిణీ కళ్యాణము, శృంగార నాదేయోపాఖ్యానము, శ్రీకృష్ణ రాయబారము, హనుమద్రామ సంగ్రామము అనసూయ చరిత్రము, భాష్మక పంతులు" అని బి దేవేంద్ర, బి ఏ, కార్యదర్శి గారు తెల్పుచున్నారు

విమాన సంచార ప్రదర్శనము

షాబహాదుర్ గారి దక్కన్ ఏరోక్లబ్బు దినము అభివృద్ధి చెందుటకు తీరు కలిగిస్తున్నదానికి ప్రజలు మిక్కిలి తోడ్పడుచున్నదియు తెలియగలదు. ఇప్పుడు ఈ క్లబ్బుకు చాలా సౌకర్యములు ఉన్నవి. ౨౦౦ మందికంటె ఎక్కువ సభ్యులు గలరు అందరును చందాలను క్రమముగా చెల్లించుచున్నారు. బాంబర్ మిజ్జా కోను తెప్పించెదరు. వాన్ సాహెబ్ అను విమానము లకు లేని కొన్ని చిత్రములు తెప్పించుచున్నారు. అయితే వాటిలో ఒక్కొక్కదానిలో ముగ్గురు వ్యక్తులు కూర్చుండుటకు వీలున్నది. హైదరాబాదు నవంబరు ౧౫ సాయంకాలము జరుగబోవుచున్నవి. ఆ దినము సాయంకాలము "మీర్జా గారు" విమానము తో ఒక సమయము గొప్ప ప్రదర్శనము చేసెదరు. బొంబాయి, మదరాసు క్లబ్బుల వైమానికులును కొందరు ఈ ప్రదర్శనములో పాల్గొనగలరని తెలియుచున్నది ఈ ప్రదర్శనము సాయంకాలము ౩ గంటలకు ప్రారంభమగును చూడ వచ్చువారికి ఏర్పాట్లు చేయబడును.

ఉద్యోగవిషయములు

మౌల్వీ సయ్యదు అహమదుసా॥ వర్తకంతాలుక్దారు డివిజన్ హనుమాకొండ జిల్లా వారు పింఛను మీద వెళ్లినందున ఆలీజనాబు సూబేదారుసా॥ వరంగలు గారి సిఫారసు పైన ఆలీజనాబు సదరుల్ మహాం బహద్దరు సర్కారు అలీగారి ఆజ్ఞను బట్టి మౌల్వీ మహమ్మదు హుసేన్ సా॥ మహమ్మదాబాదు ను వరంగలుగారిని మున్సరిమగా యేర్పాటు చేయనైనది

ఆలీజనాబు సదరుల్ మహాం బహద్దరు సర్కారు అలీగారు నాజంసా॥ యింటెజాం ఆబ్కారీగారికి యిక్కడ ఉదహరించబడిన విధముల హుక్కులు యివ్వనైనది

ఇనిస్పెక్టరు అబ్కారీయొక్క తన్ఖాను మొత్తము — మొఖాస్ అన్ని విధములను పెంపుదల కఠిన శిక్షలు వేసే దారులకు స్వాస్థ్యము రద్దుపరచుట మరియు ౧౫ం నుండి ౨౫ం వరకు ౨౦ం నుండి ౧౨౫ వరకు తగ్గించుట చేయుట

రాయి జగన్నాథప్రసాదు గారు నాజం యొజ్రజాజి ఆ తాలూకాకు ౩౦౦ రూపాయల దివాని హుక్కులు యిచ్చుటకు మంజూరి అయినది.

మౌల్వీ మీరు మహబూబలిసా॥ మున్సిఫ్ రాజపేట పనుసౌన ముద్దతు ముల్కీ మతులోనే యింకా ౬ మాసములు పొడిగించి మంజూరీయియ్యనైనది

మౌల్వీ వలీ అలీసా॥ మున్సిపుతా॥ రక్షిగారి ఒక నెల సెలవు ౧౦ ఆజూరు నుండి ౧౯౪౩ ఫ నుండి అనగా మోహిన్ మహమ్మదు అలీ సా॥ బి ఏ. ఎల్. ఎల్. బి గారిని మున్సరిముగా మంజూరు చేయనైనది.

మౌల్వీ అఫ్జలుద్దీను సా॥ పాదరషే మున్సిఫ్ తాలూకారాగారికి రెండుమాసములు సెలవు ౯ ఆజూరునుండి యివ్వబడుచున్నది మౌల్వీ కమరుద్దీను సా॥ నీలోఫరు లేకపోయిన మున్సరిమీకొరకు మంజూరీయియ్యనైనది

మౌల్వీ సయ్యదు బురహాను ద్దీను సా॥ మున్సిఫ్ తాలూకా ఆమరాబాదు గారికి రెండుమాసములు సెలవు ౧౫ ఆజూరు ౧౩౫౨ ఫ నుండి ౧౯౪౩ ఫ వరకు మరియు గోవిందరావు గారిని మున్సరిముగా యేర్పాటు చేయుటకు మంజూరు అయినది

ఇంటిదొంగను ఈశ్వరుడైన పట్టలేడు

హైదరాబాదు ౨౨ అజూరు యింజనీరింగు కాలేజిలో దొంగతనము జరిగినట్లు యిదివరకే ప్రకటించుట తెలిసినదే. ఒకరు మాసములు గారు మౌల్వీ బరకతుల్లాసా॥ గారు నిగ్రాన్ కారు మహాసభు వీరయ్యరిని మోస్తరు వీరిని బర్తరఫ్ తరువాత పరిశోధించగా బరకతుల్లాసా॥ మహాసభుకు జమానతు మీదను చేయబడెను నేరస్తుడు రు ౧౫౦౦౦ రూపాయలు దాఖలు చేసెను

గోలకొండ పత్రిక
ప్రమాదీచ సం॥ కార్తీక శు॥ ౧౫
గురువారము

౧౯౩౩ లో పరిశ్రమశాఖ

౧౩౪౧ ఫసలీలో మ. ఘ. వ. నిజాము ప్రభుత్వము యొక్క వాణిజ్యపరిశ్రమ శాఖ వారు చేసిన పనులనుగూర్చి నివేదిక మాకు చేరలేదుగాని ఆ నివేదికనుగూర్చి ప్రభుత్వము వారి విమర్శనము మాత్రము అందినది మూలమైన నివేదిక లేకుండ ఆ నివేదిక చర్చించిన ప్రభుత్వ శాఖ చేసిన పనులను ఒక్క ప్రభుత్వపరిశీలన సహాయముతో విమర్శించుటవలన యథార్థము తెలియుటకు వీలుండకపోవచ్చును. కాబట్టి ఎప్పుడైనను ప్రభుత్వమువారి పరిశీలనలను పంపుటకు ముందు వాటికి మూలములైన నివేదికలు పంపుట యుక్తము. మాకు ఇంతవరకును సాధారణముగా నివేదికలను ముందుగా పంపకయే ఆ నివేదికలపై ప్రభుత్వాభిప్రాయము మాత్రముపంపి తృప్తిపొందుట జరుగుచున్నది. ఇకమీదటనైనను దీనికి బాధ్యులు లోపమును తీర్చెదరుగాకయని మా విన్నపము

ప్రభుత్వమువారి పరిశీలనానుసారము వాణిజ్యపరిశ్రమశాఖవారు నివేదనసంవత్సరములో చేసినపని తృప్తికరముగా నుండినట్లు కనబడుచున్నది. గృహపరిశ్రమాలయము [కాటేజ్ ఇండస్ట్రీస్ ఇన్స్టిట్యూటు) సంవత్సరమంతయు పనిగల్గి యుండినట్లును మొత్తముఖర్చు రూ ౩౯౬౦౦ అయినట్లును తెలుపబడినది. నివేదనవత్సరములో సదరు ఆలయము తయారుచేయువస్తువులు ఎక్కువగా అమ్ముకుపోయినవని వినుటకు సంతసించెదము. నివేదన సంవత్సరములో విశేషమేమనగా ఇన్స్టిట్యూటునకు నాందాశాఖయొక్కట చేతిపని మూలమున కాగితముల తయారు చేయువారికి తోడ్పాటకై ఏర్పరుపబడెను సేల్సుడిపో (అమ్మకపుశాఖ) రూ ౨౩౯౦౦ ల ఎలువగల సరకును అమ్మగల్గెను, నివేదికవలన అసలు ఇన్స్టిట్యూటు ఎంతసరకును తయారుచేసినదియు తెలిసిననేగాని ఈ అంకెలు సేవకు అమ్మకముయొక్క పరిస్థితి సంతయు తెలుపజాలవు

వరంగల్లులో సర్కారువారి పరిశోధనజంపఖానాల ఫ్యాక్టరీకూడ తృప్తికరముగా పనిచేసినట్లు తెలుపబడినది అది చౌకగా జంపఖానాలను తయారుచేసి చక్కగా అమ్మగల్గెను. నేతపాత పద్ధతులకంటె మేలైన వాటిని ప్రదర్శించుట మూలమును ౧౨౩ మంది జంపఖానాల తరిక్షీదగుట గృహ పరిశ్రమాలయమును సార్థకము జేయుట సర్కారువారు ఫ్యాక్టరీ యిచ్చిన సాయముచేసినది కాని నివేదన వత్సరములో అది లాభము ను చూపించలేదు ఫ్యాక్టరీఖర్చులు మొదటలోంచె చాలామట్టుకు తగ్గింపబడెను ఇందువలన్ల జంపఖానాలు చౌకయై అమ్మకము ప్రోత్సహింపగలదని ఆశించెదము నిజాం రాష్ట్రము వారు మొదలు తెలంగాణ ఎక్కువకు ప్రాముఖ్యత నిచ్చుట కలవరించో సర్కారు నవ్య పరిశ్రమత్వంలో వ్యక్తిగాకలదు బ్రిటిషు యిండియాలో సర్కారువారు తమ స్వదేశీ యుద్యమమునకు తోడ్పడకపోయినచో యత్నప్రజల మొత్తముచుండె ఇచట ప్రజలు సర్కారువారే ముందుకు వచ్చినయెడ వారికి తోడ్పడకుండుట చింతనీయము.

ఇండస్ట్రియల్ ట్రస్టు ఫండు ఆదాయము నుండి వాణిజ్య పారిశ్రామిక శాఖవారు పరిశ్రమలకు అప్పులిచ్చుట మూలమున ఖర్చుపెట్టినదానిని గూర్చి ప్రభుత్వమువారు విమర్శించుచు ౧౫ మంది దరఖాస్తుదారులకు అప్పులీయబడెననియు అందులో ౧౧మందివిషయములో ఈయబడినఅప్పులు ఒకవేయికంటె పైగాలేవు కాబట్టి చిన్న పరిశ్రమలు ఉపేక్షింపబడలేదని తేలుచున్నదనియు చెప్పుచున్నారు: మా అభిప్రాయములో చిన్న పరిశ్రమలు ఉపేక్షింపబడుట మాత్రము లేదనునంత చాలదు. ఇతర పరిశ్రమల పోటీకి నిలువలేక చిన్నపరిశ్రమలవారు పని నైపుణ్యము గల్గియు బ్రతుకుదెరవు సంపాదించుకొనలేని కాలములో ప్రభుత్వమువారు తండ్రివలె అట్టివారికి విశేషముగ తోడ్పడవలసి యున్నది. హైదరాబాదు రాష్ట్రములో నవీన పరిశ్రమల పద్ధతి ప్రారంభదశయందున్న ఈకాలము పరిశ్రమశాఖవారి దృష్టిని విశేషముగా చిన్నపరిశ్రమలవైపు పోనిచ్చినయెడల తక్కినదేశములలో మిల్లులవలన కలిగిన నష్టములను తప్పించుకొనుటకు సాధ్యమగును.

ఫర్మానాలు

ప్రభువుగారి ఫర్మాను

మిఠాయివానికి గౌరవము

హైదరాబాదులో ... దుకాణం పెట్టి మిఠాయి తయారు చేసి అమ్ముకొను సేఠ్ నారాయణ్ దాస్ ... అను వాని తయారు చేయు "మక్కా ౧౦ బూంది" అను పదార్థము వారి ప్రభువుగారి మెప్పుకొన్నారని మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఒక ఫర్మానాద్వారా అనుమతి నిచ్చిరి

ప్రభువుగారి మనుమని పేరు

మజ్లీసుయొక్క ఫర్మాను

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు తమ మనుమని పేరు విషయమున మజ్లీసుయొక్క ఫర్మానును తేది ౬ రజబ్ హిజరీ సాలు జారీచేసినారు. అందులో ఆజంజా బహదరుగారి కుమారుడు తల్లితండ్రి (ఖలీఫా అబ్దుల్ మజీద్) గారి యింటిలో పుట్టినాడు కాబట్టియు, ఖలీఫాగారి వంశమందు ఇదియొక గొప్పవిశేషముగనుకను గౌరవ చిహ్నముగా తల్లితండ్రిగారి పేరులో నొకభాగమును బిడ్డపేరుకుచేర్చి వ్యవహరించుట మంచిదని తమకు తోచినట్లును అందువలన మజీద్ అనుమాట పేరుతో కూడ చేర్చబడినట్లును, ప్రభువుగారు తెల్పుచున్నారు. ఈపేరు రెండు రాజవంశములకు మాత్రమే ఉపయోగింపబడగలదు. దీనికి ౧౭ జమాదిసాని ౧౩౫౨ హిజరీసాలు జరీదా గెజెట్టులో తెల్పిన పేరుతోగాని బిరుదుతోగాని సంబంధమేమియులేదు. ఈ విషయము ఖలీఫాకు తెలిసిన వెంటనే వారు ఆసూచనను సమ్మతించి అది చాలా శుభమైనదని తలచిరి. తల్లితండ్రియు తండ్రికండ్రియు కూడ బాలుని నామకరణమందు పాల్గొనిరి

లిఫాఫా ౧ కి ఒక అణా

... తారీఖు ౧౩౫౨ హిజరీసాలు మ. ఘ. వ. నిజాంప్రభువుగారు పోస్టుకవరు (లిఫాఫా) నకు ౧ అణా ప్రకారం యిజ్రా చేయుటకు ఫర్మాను జారీచేసినారు

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

మౌలాఅలీ ఉర్సు ౧౯౩౩

పైజెప్పబడ్డ ఉర్సులో ముఖ్యదినమగు చిరాగాందినము ౧౯౩౩ నవంబరు ౬ వ తేదీ సోమవారమునాడు అగును కాబట్టి మౌలాఅలీకి పోదలచిన ప్రయాణీకులకు తెలుపుటయేమనగా వారు నిజాం రైల్వే-స్సులలో సికింద్రాబాదు స్టేషనుకువచ్చి అచట సిద్ధముగానుండు రైలుబండ్లలో ఎక్కి సులభముగా మౌలాఅలీకి చేరవచ్చును.

సికింద్రాబాదుకును స్థలముకును మధ్య ప్రయాణీకులరద్దీని తగ్గించుటకు ఎక్కువ యేర్పాట్లుచేయబడినవి స్థలమునుండి సికింద్రాబాదుకు తిరిగివచ్చు ప్రయాణీకులను గొనివచ్చుటకై బసు సర్వీసు కనెక్షను ఏర్పాటుచేయబడినవి ౧౯౩౩ నవంబరు ౬ వ తేది సోమవారము సాయంకాలము ౪ గంటలనుండి ౧౯౩౩ నవంబరు ౭ వ తేది మధ్యాహ్నమువరకు ఘటకేసరి హైదరాబాదు చిన్న రైలు స్టేషను బొల్లారం వీటిమధ్య చిన్న రైలుమీదను హైదరాబాదు-పెద్ద రైలు స్టేషను మౌలాఅలీకి సికింద్రాబాదు స్టేషను వీటిమధ్య పెద్ద రైలుమీదను సాధారణముగా నడచు సబర్బన్ రైలుబండ్లుకాక ప్రత్యేకముగా నడుపబడును. సాధారణముగా నడుపబడు బండ్లకు బదులుగా ప్రయాణీకులుండు కొద్దిప్రత్యేక [illegible] బండ్లు ఎన్నిమారులైనను నడచును ఈప్రత్యేకబండ్లు ప్రతిసబర్బన్ (నగరసమీపపు) స్టేషనులో నిల్చును ... లోను నిలుచును

తేది ౩౦ అక్టోబరు
సికింద్రాబాదు

(సంతకము)
ఎచ్. [illegible]
[illegible]
[illegible]

నిజాం ప్రభుత్వ ... పర్పాట్లు.

భారతీయులకు కరీంభాయ్ మిల్లుల నిరాకరణ

(౫ వ పుటనుండి తరువాయి)

కరీంభాయ్ మిల్లులకు ఇంగ్లీషువారికి ... [illegible] ... నిజాం సర్కారు ... [illegible] ... కంపెనీ మిల్లులలో ... [illegible] ... నిజాం ప్రభుత్వమువారు కరీంభాయ్ మిల్లుల విషయములో ... [illegible] ... ఆరోపణలను ... [illegible] ... మున్నది

ఇది యిటులుండగా ... [illegible] ... కరీంభాయ్ కంపెనీలు ... [illegible] ... ఇండియా ... [illegible] ... మిల్లులు ... [illegible] ... తెలియుచున్నది

కరీంభాయ్ కంపెనీలు చేసినమాయ

వాటాదార్ల "కండకు గంత"

మిల్లులడబ్బునుంచి సంగ్రహించుట

ఇండూరు మిల్లులగూర్చి ఆడిటరు నివేదిక

కరీంభాయ్ మిల్లులనబడు కరీంభాయ్ కంపెనీల వారి వశమందున్న మిల్లుల కంపెనీలో ఇండూరు సంస్థానము ... [illegible] ... మిల్లులు ... [illegible] ... ఆడిటరు నివేదిక ... [illegible] ... కరీంభాయ్ ... [illegible] ... కంపెనీవారు ... [illegible] ... మిల్లులకు ... [illegible] ... సంగ్రహించినారని తెలియుచున్నది ... [illegible] ...

... [illegible] ... నివేదికలో నిట్లున్నది. "ఇంతవరకు ... [illegible] ... మిల్లుల ద్రవ్యమునుండి అవశ్యకముగా సంగ్రహించబడి ... [illegible] ...

ఉపయోగించుకొని యుండినను మిల్లుల వాటాదార్లకున్న డబ్బిచ్చియున్న వారికిన్ని కొత్త కొత్త సిలకలకు ... [illegible] ... వివిధముగ ప్రకటింపబడిన మిల్లు జమాఖర్చు లె క్కలనుమించి వాటాదార్లను ... [illegible] ... ల ప్రత్యక్షదికేమి భయముచేసి. కదా ... [illegible] ... తో ... [illegible] ... చేయుచుండిరి"

... [illegible] ...

"మొత్తం ... [illegible] ... ములతో కమాఖర్చు ... [illegible] ... జూను, డిసెంబర్లనాటికి తాత్కాలికముగా డబ్బు తెచ్చి వాటాదార్లనుండియు మిల్లులను అప్పిచ్చినవారినుండియు నిజస్థితి కప్పివేయుచుండెను. తర్వాత ఆకాలములో అయిపోయిన వెంటనే ఆతెచ్చిన డబ్బుఅంతయు కంపెనియొక్క ఖాతానుండే మరల సంగ్రహింపబడెను"

విదేశపు వెన్నపై సుంకము

... [illegible] ... సుంకము విధించుచు సర్కారువారు ... [illegible] ...

శ్రేష్ఠమైన జంపఖానాలు

... [illegible] ... జంపఖానాలు ... [illegible] ...

... [illegible] ...

హాసన్ ... [illegible] ...

జంపఖానాల దుకాణము

ఆలంపూరు జిల్లా రాయచూరు

పురపాలకసంఘ శాసన సంస్కరణ

క్రొత్త చిత్తుచట్టపు ఏర్పాట్లు

ఇంతవరకును హైదరాబాదు పురపాలక సంఘము సర్కారువారిచే పేర్కొనబడిన ఇరువదిమంది సభ్యులతో ఏర్పడిన యుండెను. ఇప్పుడు ఆ సంఘమునకు మార్పుచే యుటకై ఆలోచించిన సవరణ చిత్తుచట్టముయొక్క ప్రధానాంశము లీ క్రింది విధముగా నున్నవి. ఆ చిత్తుచట్టము ప్రకారము క్రొత్త పురపాలక సంఘమునందు ముప్పదిమంది సభ్యులుందురు. వారిలో సగముమంది మాత్రమే ప్రభుత్వమువారిచే పేర్కొనబడుదురు. ఈ పేర్కొనబడువారిలో కొందరు ప్రభుత్వ ప్రతినిధులు, మరికొందరు ప్రజా ప్రతినిధులు నై యుందురు. మిగిలిన పదిహేనుమంది నగరవిభాగములను బట్టి ప్రజలచే ఎన్నుకొనబడుదురు. పురపాలక సంఘముయొక్క అధ్యక్షుడును, ఉపాధ్యక్షుడును ప్రభుత్వమువారిచే పేర్కొనబడుదురు.

పురపాలక సంఘముయొక్క అధ్యక్షుడును, ఉపాధ్యక్షుడును ప్రభుత్వము చే నియమింపబడుదురు. ఉపాధ్యక్షుడు సభ్యులచే ఎన్నుకొనబడును. ఇట్లు పూర్తిగా ఏర్పడిన పురపాలకసంఘము ఇతరుల సభ్యులు కూడిన స్థాయిసంఘమును కొన్నిటిని నియమించును. ఈ స్థాయి సంఘములో ఇద్దరు అధికారులుగ నుందురు. దాని శేషము దాని సభ్యులచేతనే ఎన్నుకొనబడును.

పురపాలకసంఘము ఒకసారి ఏర్పడిన పిమ్మట మూడేండ్లుండును. తిర్గి మరల ఎన్నికలు జరుగును. వోటిచ్చుటకు తగిన అర్హతల విషయమై ... (౧) ... (౨) ... (౩) ఒప్పుకొనబడిన ఏదోయొక్క విశ్వవిద్యాలయమునందు పట్టము పొందిన గ్రాజుయేటై యుండవలయును. (౪) భూకామందులు ... పురపాలక సంఘము నీటి పన్నును, బండ్లపన్నును, ఆస్తిపన్నును, జీవజంతువులపై పన్నును విధించి వసూలుచేయుటకు హక్కు కలిగియుండుటయేగాక మునుముందు ప్రభుత్వమువారి అనుమతిపొంది అప్పులను పొందవచ్చును. మరియు అది శానిటేషను నిర్వహింపవలసిన నగరారోగ్యము, ... వీటికి సంబంధించిన విషయములకును పుట్టుక చావు వివాహముల లెక్కలు వ్రాయుటకును, ... మొదలగు ... మార్కెట్టు ... ప్రస్తుతము ... ఇంతవరకు విద్యాశాఖవారు నిర్వహించుచుండిన ప్రారంభవిద్యను ... పురపాలక సంఘము భాధ్యతయై యుండును. ఇప్పుడు ఎన్నుకొనువారి పట్టీ తయారుచేయబడుచున్నది. అది పూర్తియైనవెంటనే క్రొత్తచట్టము ప్రకారము ఎన్నికలు జరుపబడును.

ఉస్మానియా వాటాదార్లసభ

నవంబరు ౪ వ తేది శనివారమునాడు సాయంత్రము ౪ గం॥ కు సుల్తాను బజారు (రెసిడెన్సిబజారు)లో రాజా పింగిలి వెంకటరామారెడ్డి గారి యింటిలో ఉస్మానియా మిల్సు లిమిటెడు వారి వాటాదారుల యొక్క సభజరుగును. ఆమిల్లు కంపెనీయొక్క ప్రస్తుత పరిస్థితినిగూర్చియు ఇకమీదట ఆమిల్లులను ఎట్లు పనిచేయించవలసినదను విషయమును గూర్చియు వాటాదార్లయొక్క హక్కులను వారి ... సంరక్షించు యుపాయమునుగూర్చియు ఆలోచించెదరు. వాటాదార్లందరు హాజరుకా ప్రార్థితులు.

నైసరాయిగారు దయచేయు ఆరోటము

... దయచేయుదురు ... నైసరాయిగారు ... మొదలుకొని ... వరకు ... యువజనులకు ... జంతువులను ... జంతువులను వేటచేయుటయేగాక జంతువుల ...


రాకపోకలు

హైదరాబాదు ... నవాబు ... మొదలగు ... దర్శనమునకు వెళ్లియున్నారు

నవాబు ... బహద్దరు ... కమేటిలో ... హైదరాబాదునకు దయచేయు గలరు

... ఆఫీసు ఏర్పాటు

ఆసిఫమహాదమ ... వుంపబడిన ... ఆఫీసు ... ఏర్పాటు చేయబడినది



వ్యాఖ్యాతలకు కొన్ని నియమములు

సంస్కృతకళాశాల

ఇప్పుడు మనుస్మృతి వ్యాఖ్యానములలో మేధాతిథి వ్యాఖ్యానము ప్రాచీనమయినది బల వత్తము ప్రమాణముగా నున్నది. అది వదలి [illegible] అంశములులేవు. దానివలన అనేకవిషయములు తెలియును. కాబట్టి దానిని మేధాతిథి భాష్యమనినా [illegible] భాష్యముగా గొప్ప పాండిత్యమును ఉపన్యసించును. మేధాతిథి కాశ్మీర నివాసియనియు [illegible] శతాబ్దియందుండినవాడనియు పలువురు నమ్ముచున్నారు. మనుస్మృతి చరిత్రను హిందువుల ఆచారములు ఎరుగగోరువారికి మేధాతిథి భాష్యము చాల ముఖ్యమైనదని ఇప్పటికిని ఎంచబడుచున్నది. దీనికి తరువాతవచ్చి ఇప్పుడు మనకు కనిపించు వ్యాఖ్యానములు ఒకటిరెండు తప్ప తక్కినవన్నియు మన భాష్యమునే అనుసరించినవి. వారు శాసించిన వ్యాఖ్యాననియమములు చాల [illegible] తాత్పర్యములు ధర్మశాస్త్రము లని యెంచుకొనబడు గ్రంథముల ప్రామాణ్యమునే ఈ భాష్యకారుడు శంకించినాడు. వారి భాష్యమునుండి ఇటుకొన్ని వచనముల నెత్తి వ్రాసెద:—

„మనుర్నామ కశ్చిత్ పురుషవిశేషో [illegible] వేదశాఖా [illegible] సంపన్న [illegible] పరంపరా ప్రసిద్ధః."

(మనువు వేదవిభాగముల నభ్యసించినవాడు [illegible] కారణము అచరించి స్మృతి [illegible] ప్రసిద్ధిజెందిన యొక పురుషుడు.)

భాష్యకారుడు మనువు దేవాంశ సంభూతుడను అభిప్రాయమును ఒప్పుకొనినవాడు కాడనుటకు ఈవచనము స్పష్టమైన తార్కాణము. మనుకృతమని చెప్పబడు స్మృతిని లిఖించిన పురుషుడు తనకు సత్యమని నిశ్చితమైనదానిని అనుసరించి ఆచరించియుండుటవలన మాత్రమే అది ప్రమాణ గ్రంథమైనది. ఈక్రిందివచనము ఈ అభిప్రాయమును మరికొంత సమర్థించుచున్నది:

„[illegible] గ్రంథముపనిబధ్నీయాత్ [illegible] ప్రమాణీకరేత్"

([illegible] గ్రంథమును వ్రాసినయెడల అతడును [illegible] మనువు [illegible] ప్రమాణముగా గలడు.)

మనువుకు తరువాత [illegible] పవిత్రులైన పండితులును పుట్టుచో మనుస్మృతివంటి స్మృతినివారు వ్రాయవచ్చునని ఈవచనము సూచించుచున్నట్లున్నది. కాబట్టి మనము మేధాతిథిగారి నిబంధనను అంగీకరించుపక్షమున, ఈకాలపు అవసరములకు తగినట్లు ఈకాలమందు చాలినంత అర్హతగలవారు క్రొత్త ధర్మములను శాసింపవలసిన యెడల అటంకమేదియులేదు:—

ఈవిషయము భాష్యకారుని ధర్మములకు [illegible] ఇంతకంటె నొక్కి చెప్పబడినది.

„[illegible] మనుష్యధర్మానపి [illegible]"

([illegible] ఇష్టమైనవారికి సమ్మతముతో, [illegible] ఆ ధర్మము.)

దీనికి కారణమేమి? ఏమనగా,

„[illegible]
[illegible]

[illegible] ఆత్మన [illegible]"

([illegible] విషయము [illegible] ప్రమాణ [illegible] తెలియును. [illegible] విషయము [illegible] చెప్పబడును.)

కాబట్టి ధర్మమును సత్యవర్తన నియమము [illegible] పవిత్రాత్ముల [illegible] పగులు [illegible] స్మృతుల యంతే ప్రమాణము [illegible] ఎవరికిని సంశయము [illegible] మేధాతిథియిట్లు స్పష్టముగా చెప్పుచున్నారు:

„[illegible]"

(యేది ధర్మమును [illegible] గ్రంథములు [illegible] దానివలన ప్రయోజనమేమిగానిలేదు [illegible])

ఇంత ముఖ్యమైన వాక్యమును ఇంతకంటె మంచిమాటలలో [illegible] వీలులేదు. పవిత్రాత్ముల వ్యవహారానుభవములయందు మాత్రమే మనకు సాంఘికాభి వృద్ధియొక్క మూలము గలదు.

మరియు మేధాతిథి యిట్లు వచించినాడు.

„[illegible]"

(ధర్మము ఆచరించునప్పుడే అది చక్కగా తెలియునని [illegible] ధర్మానుష్ఠానమే ధర్మజ్ఞానమనబడుచున్నది.)

ఇట్లు స్మృతిగ్రంథములు కొన్ని మొదలనే అన్వయించును. ఇంతేగాక స్మృతులను మనగల నెల్ల గొప్ప ప్రమాణములనియు అవి సర్వకాలములకు శాసనము అనియు తలచరాదు. అయితే [illegible] నిర్ధారణచేయుట? భాష్యకర్త ఇట్లు వచించినాడు.

„[illegible] ప్రమాణం నస్మృతి మాత్రం."

[ప్రమాణము గల స్మరణమే ప్రమాణమగును గాని కట్టి స్మరణము కాదు]

స్మృతిగ్రంథము ప్రమాణమైనది లేనిది కనుగొనుటకు ఈపద్ధతి సులభమైనది. మేధాతిథి మరియు నిట్లు వచించినాడు:

„[illegible] స్మృత్యాచారయోః ప్రామాణ్యం"

[కారణము స్పష్టముగా కనబడుచుండు అనగా [illegible] ఐహికములగు స్మృత్యాచారములు ప్రమాణములు కావు.]

సంస్కృతభాషలో వ్రాయబడినదంతయు శాస్త్రమని అజ్ఞానముచేతనో లేక ప్రాకృతబుద్ధిచే తనో తలచువారికిది గొప్పదిక్కు.

[illegible] మతగ్రంథములలో [illegible] మాటయే ధర్మమని తలచు అతిప్రాచీనకాలపు [illegible] భాష్యకారుడు తెల్పిన [illegible] భావము [illegible] మనస్మృతియందు మొదటి అధ్యాయములో వర్తించుడు [illegible] భాష్యకారు [illegible] వ్రాసినారు.

„[illegible]"

[పైజెప్పిన ప్రమాణములు [illegible] ప్రయోజనము. ఎందుకనగా [illegible] శాస్త్రము [illegible] కొన్ని [illegible] తెలిసి [illegible] కలుగును. కాబట్టి మేము దానిని ఇంతకంటె [illegible] ప్రక్రియా [illegible] వానిని [illegible] అనాల్యుడు వ్రాసిన [illegible] ఆగమములను [illegible] విషయమున అభినివేశము వహింపవలసిన పనిలేదు. ధర్మములను శాసించువిషయమున [illegible] స్వయముగలుగునా లేక [illegible] ప్రయోజనములేదు.]

నేను ఈవచనములను ఇంతటితో ముగించి మేధాతిథియొక్క సత్యానుసారియు ఉదారమును అగు ఆత్మ ఆగమముల అర్థవివరణమందు మనలను ప్రేమించుగాకయని ప్రార్థించుచున్నాను. మనము పవిత్రములని తలంచు గ్రంథములనుండి ఈ మూడు శ్లోకములను మఱువరాదు.

„[illegible]
[illegible] ప్రాయ పరశ్శతం"

[విద్వాంసులును సత్పురుషులును ఎప్పుడుగాని [illegible] అనుసరించునదియు వారి హృదయమునకు సమ్మతమైనదియు ఏదిగలదో అదియే ధర్మము. తనకు హితముకానిదానిని యితరులకు చేయరాదు, ఇది ధర్మసారము. దీనిని [illegible] కోట్లకొలది పుస్తకములలో చెప్పబడినదాని నేను సగము శ్లోకములో [illegible] పరులను బాధించిన పాపము.]

—[illegible]

భారతీయాయుర్వేదాజ్ఞ

ప్రసవతంత్రము

గర్భిణికి గర్భధారణ కాలమునందు శ్రోత్రేంద్రియమునకు (చెవులకు) ప్రీతికరమైన సంగీతము మొదలగు వాటియందిచ్ఛ కలిగియుండునపుడు అదిలభింపనియెడల గర్భస్థశిశువునకు శ్రోత్రేంద్రియమునందు (చెవియందు) బాధ త్వగింద్రియము (శరీరము)నకు ప్రీతికరమైన చందనాద్యనులేపనవస్త్రాలంకారాది వ్యాపభోగముల యందిచ్ఛ కలిగియుండునపుడవి లభింపనియెడల గర్భసంశిశువునకు శరీరమునందు బాధయు కనులకు ప్రీతికరమైన దేవతావర్గ నామంయాదివిచ్ఛ కలిగియుండునపుడు అదిలభింపని యెడల నేత్రేంద్రియములకు బాధయు, నాలుకకు యుక్తమైన షడ్రసాన్న భక్ష్యభోజ్యాది పదార్థసేవన యందిచ్ఛ కలిగినపుడవి లభింపనియెడల గర్భస్థశిశువునకు నాలుకయందు బాధయు ముక్కునకు ప్రీతికరమైన సుగంధద్రవ్యములను వాసనజూచుట యందిచ్ఛ కలిగినయెడ నదిలభింపమి గర్భస్థశిశువునకు ఘ్రాణేంద్రియము (ముక్కు) నందు బాధయు కలుగుటయేగాక గర్భిణికిగూడ బాధ కలుగును కావున గర్భశిశువుయొక్క బాధానివారణార్థమై యెట్లైనను గర్భిణికోరిన పదార్థముల నిప్పించవలయును

సూ॥ దౌహృదవిమాననాత్కుబ్జం కుణిం ఖంజం జడం వామనం వికృతాక్షం అనక్షం వా నారీసుతం జనయతి సు

ఇట్లు గర్భిణి కోరినపదార్థముల నొసంగకయున్నచో యీ గర్భిణి కుంటితనము చేతులు వంకర, మొద్దుతనము వికారమైనదృష్టి లేక గ్రుడ్డితనము మొదలగు వికృత రూపములుగల శిశువును బ్రసవించును

సూ॥ తస్మాత్సా యద్యదిచ్ఛేత్ తత్తత్ స్వైవ దాపయేత్ లబ్ధదౌహృదాహి వీర్యవన్తం చిరాయుషంచ పుత్రంజనయతి సూ

అందువలన ఆగర్భిణీ స్త్రీ కోరినపదార్థముల నొసంగవలయును, అట్లొసంగినచో శౌర్యము దీర్ఘాయువు గలుగు పుత్రుని బ్రసవించును

ఇట్లే యింకను గొన్ని విషయములు గర్భిణీనియమములుగా విధింపబడినవిగాని గ్రంథవిస్తరభీతి విరమింతును

—ప్రసవగృహము పరికరములు—

సూ॥ సూతికాగారం కారయేత్ అప్రశస్త శర్కరా కపాలే దేశే ప్రశస్త పనసగనాధియాంభూమౌ ప్రాగ్ద్వారము దగ్ద్వారంవా . . . బ్రాహ్మణాద్యంతేయు రథర్వవేదవిదః తద్వసనాత్ వసనాచ్ఛాదనాపిధానసంపదుపేతం; వాస్తువిద్యా హృదయయోదాగ్ని సలిలోలూఖలవర్చ స్థానస్నానభూమిమహానస సంబుద్ధిసుఖంచ. చూ॥

పిల్లులు కుక్కలు మొదలగు జంతువులయొక్కయు మనుష్యులయొక్కయు యెముకలు తలపుఱ్ఱెలు లేనంతా ప్రశస్తమైన భూమి (స్థల) యందు వాస్తువిద్యావిశారదులును అథర్వవేదవిదులగు బ్రాహ్మణోత్తములచే నిర్ణయింపబడినట్టులు తూర్పు కిటికీగాని యుత్తరపువాకిలిగాని గర్భిణీ స్త్రీ ప్రసవించుటకుగా గృహము నేర్పఱుపవలయును అగృహమునందు మలమూత్ర విసర్జనమునకును నీళ్ళుకాచుటకును స్నానముచేయుటకును అవసరమగు ఆహారమును బక్వముచేయుటకును తగినస్థలముల నేర్పాటుచేయవలయును తలగడలు పరుపులు కట్టుకొనుటకు బట్టలు మొదలగుసామగ్రియుంగలిగి సూతికాగృహము కలుపుచేతము కలదైయుండవలయును

సూ॥ తత్రసప్తస్తాని మధుసైంధవసౌవర్చల కాలలవణ విడంగ కుష్ఠ దేవదారు శుంఠీ పిప్పలీమూలహస్తి పిప్పలీ మండూకపర్ణ్యేలా లాంగలీ వచా చవ్య చిత్రక చిరిబిల్వ హింగు సర్షప లశునకతక కణికా నీప అతసీ బల్వజ భూర్జ కులత్థ మైరేయ సురాసవాః సన్నిహితాస్యుః

అయింటియందు నెయ్యి నూనె తేనె సైంధవలవణము మొదలగు వస్తువులు వాయువిడంగములు చెంగల్వకోష్ఠ దేవదారు పిప్పలి మోడి యేనుగ పిప్పళ్ళు సరస్వతీయాకు యిలకలు పొత్తి నుంప చిన్న చెంగల్వ వస చవ్యము చిత్రమూలము చిరిబిల్వము ఇంగువ ఆవాలు యెల్లిపాయలు చిల్లగింజలు నాయు వేపాకు టెకవెన్న ఏకసేమారేడు చెక్క భోజ్యపత్రము ఉలవలు యిప్పసారాయము ద్రాక్షఖర్జూరము మొదలగు ఆసవములును సిద్ధముగా నుంచవలయును

నెయ్యి మొదలు ఉలవలవఱకుగల పదార్థములన్నియు తక్కాలోపయోగముగా వాడుటకు సిద్ధముగానుంచవలయునని చెప్పబడినవి యిప్పసారాయము ప్రసవించినవెంటనే త్రాగించుటకు ద్రాక్ష మొదలగు యితరాసవములు ప్రసవమునకు పూర్వము త్రాగించుటకును సిద్ధముచేయవలయును యీరీతిగా సుఖముగా ప్రసవించుటయు ప్రసవించినతరువాత మనిషి సరిగ స్థిరముగా నుండుటయు సంభవించును.

సూ॥ అశ్మానౌ ద్వౌ ద్వే చ తీక్ష్ణే సూచి పిప్పలకౌ వర్ధమానకౌ చ ద్రవ్యాణి ఉత్తరాయణాని ద్వే పాత్రే చ వర్ధమానౌ . . .

యిరికియింటియందు మన్నుగాని దూది వంటి గుడ్డలుగాని సంచులుగాని ఇనుపవిగాని సెండితో, చేయబడినవిగాని పొంచికసంగల చిన్నముద్దలను గ్రుడ్డకత్తుము మొదలగు మంచిపదునుగల చిక్కకత్తులను ప్రశస్తమగు కత్తి మారేడు కర్ర)తో చేయబడిన రెండు పెంచెలను నుంచవలయును

యింటి గుండ్రాళ్ళు శిశువు కలిగినవెంటనే నవ ప్రక్కలయందు ముక్కు ముఖ్యముగా చివరకు నూనెటను యికను యొక్క దొక్క హెచ్చుతగ్గు ప్రసవముగలవా అచ్చటచ్చట యెల్లి చక్కగా (అనగా) అందముగానుండునట్లు నవరించుటకును సూదులు చేప్రలు ప్రూటుపసు రుచి బడినవి ఒకవేళ చిక్కనా హెచ్చుత్తగ్గులు సంభవించినను శిశువు చక్కగా బయలుపడక గర్భమున చిక్కుకొనినయెడల వీలగువంతవఱకు ప్రాణముతో శిశువును బయటకు తీయుటకును లేనిచో తల్లికి హానికలుగకుండునట్లుగా శిశువును ఛేదించి బయటకు దీసివేయుటకును బాగుచేయుటకును, ఇక్కడ చేయబడినవియు వేదనగలవియు నగు శస్త్రములను సిద్ధముగానుంచుట చెప్పబడినది మంచములు రెండును యొకటి బాలెంత పడుకొనుటకును రెండవది శిశువును బయలుదేరబెట్టుటకును గావలయును

సూ॥ తతః ప్రవృత్తే నవమే మాసే పుణ్యేహాని. . . . . పుణ్యాహశబ్దేన ఆనూర్వమానా ప్రదక్షిణా ప్రవిశేత్సూతికాగారంగర్భిణీం తత్ర సా ప్రసవకాలం ప్రతీక్షేత చ,

ఇట్లు కావలసిన సమస్త పరికరములతో నిండియున్న అయింటియందు తొమ్మిదవనెల ప్రవేశించినప్పుడు పంచాంగశుద్ధియగు మంచిముహూర్తమున గర్భిణీ స్త్రీని ప్రవేశింపజేయవలయును ప్రసవకాలమునకై యెదురుచూచుచు గడుంగడు జాగరూకతతో పరీక్షించుచుండవలయును.

సూ॥ తత్ర తాశ్చతస్రః స్త్రియః ప్రతిపన్నకుశలాః ప్రకృతి వత్సలాః త్యక్తవిషాదాః క్లేశసహిష్ణ్వోఽభిమతాః పరిణతవయసః ప్రజననకుశలాః పరికర్మ తథుపరి తనఖాః పరిచరేయుః

ప్రసవకాలమును పరీక్షించుట అస్థలమున నిస్సందేహముగ ప్రసవవిషయము దెలిసినవారును గర్భము నపిండము రాక నిలుచుటగాని సరియగు పద్ధతులతో పిండము బైటరాక ఒకకాలు ఒకచెయ్యి మొదలగు అవయవములు మాత్రమే బయటవచ్చుటగాని జరిగినచో వెంటనే చికిత్సజేయుటకు దెలిసినవారును దయామయ హృదయులును కష్టమునోర్చుట కలవాటుపడినవారును కొంచెము అనుభవముగలవారునునగు ముగ్గురుగాని నల్గురుగాని పెద్దవాళ్ళ గోరులను చక్కగా తీసుకొని పనులుగల వారిమీద నున్నగా గోరులు అణగదీసుకొని పరిచర్యజేయుటకు గర్భిణివద్ద సిద్ధముగా నుండవలయును

సూ॥ ఉపస్థిత ప్రసవాయాః కటీపృష్ఠం ప్రతి సమన్తాద్వేదనా భవత్యభీక్ష్ణం పురీష ప్రవృత్తిర్మూత్రం ప్రసిచ్యతే యోనిముఖాచ్ఛ్లేష్మా చ సు

శ్లో॥ జాతే హి శిథిలే కుక్షౌ ముక్తే హృదయబంధనే సశూలే జఘనే నారీ జ్ఞేయా సా తు ప్రజాయినీ సూ

కుక్షి ప్రదేశము జారి హృదయబంధము (యోని ముఖబంధము) వదలి పిఱుదులయందు శూలనొప్పి కలిగినయెడల గర్భిణి శీఘ్రముననే ప్రసవించునని తెలియదగును యింకను ప్రసవకాలము సమీపించినపుడు కటి ప్రదేశము పృష్ఠభాగము వీటియందు తటతట నొప్పియు మూలబాధయు ప్రతిక్షణమునందును విరేచనములగుట మూత్రము ప్రతిక్షణము యోని ముఖమునుండి శ్లేష్మము బయలు వెడలుచుండును.

సూ॥ ప్రజాయిష్యమాణాం ఉష్ణోదకపరిషిక్తాం ఆదైనాం సంభృతాయవాగూం పాయయేత్.

ఇట్లు ప్రసవకాలము సమీపించియుండు గర్భిణీ స్త్రీకి ఉష్ణోదకముతో అభ్యంగస్నానము జేయించి బలముగానుండుట కొఱకు పాలతో కాచిన యవాగును (సగ్గుబియ్యము మొదలగువాటి జావను) త్రాగించవలయును

సూ॥ తతః కృతోపధానే మృదువిస్తీర్ణే శయనే స్థితాం ఆభుగ్నసక్థిం ఉత్తానాం శయీత

పిమ్మట ప్రక్కవేసి మెత్తగల పరుపుగల ప్రక్కయందు బాలీసు దిండు మొదలగువాటికవైచి గర్భిణి స్త్రీతొడల నొకింత ముడుచుకొని వెల్లకిలబడి అనుకొని యుండునట్లుచేయవలయును

సూ॥ అథాస్యా విశిఖాన్తరమనులోమం మనుమృజ మథ్యాశ్చ్యాన్యా పరిచారిణ్యా మేకాపశ్యేత్ ప్రజాయస్వ అచ్చాప్రవాహస్వ విప్రవాహస్వ ఆశోవిముక్తే గర్భనాడీ ప్రబద్ధే శనూలే . . . వైక్లవ్యేదిర్ఘ్యమోనిముఖా ప్రపన్నే ధర్మా . . .

అనంతరము అవలంగుల పుత్రికనానులలో నొకమ్మ, గర్భిణి యోనిముఖమునందు సుఖకరమగు తైలాదులలేపనము జేసి గర్భిణి స్త్రీకి ఇట్లాసయు దొరకనుంచుటకును ధైర్యము గొల్పుటకును యిట్లు చెప్పవలయును ఓసౌభాగ్యవంతురాలా, గర్భస్థానమునకు చేరిన గర్భనాడిబంధము తెగినదియై కటిప్రదేశము గజ్జలు పొత్తికడుపుయొక్క పైభాగము వీనియందు శూలగలిగియుండునపుడు మెల్లమెల్లగ ముక్కుట (ముక్కున శ్వాసముబిగించి వాయువు నధోముఖముగజేయుట) చేతను గర్భస్థశిశువు బయలు వెలువడునట్లు యత్నించుము గర్భస్థశిశువు గర్భాశయమును వదలి యొకింత బయలువెడలినయెడల దృఢముగ ముక్కుము. గర్భము యోనిముఖమును జెందినయెడల బైటవెడలువఱకునతిదృఢముగ ముక్కుచుండుము అని

ఇట్లు మంచిమాటలచే ధైర్యమును ఉత్సాహమును గలుగజేయుచుండవలయును లేకున్న ప్రసవిత ముఖపడుటయు ప్రసవవేదన సహింపజాలక గర్భిణి తామయు వ్యత్యాసముగ బొర్లుచు బాధపడుటయుం దటస్థించును, యిట్లు జరిగినచో యీక్రింది యుపద్రవములు గలుగవచ్చును.

REG. No. F. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy